# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - పాఠశాల విద్యా శాఖ
# జాతీయ విద్యా విధానం - 2020

విద్య అనేది మానవుని సామర్థ్యం పూర్తి స్థాయిలో పొందుటకు, అసమానతలు లేని సమ సమాజ స్థాపనకు, జాతీయ అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఒక మహోన్నత సాధనం.

దేశంలో విద్యాభివృద్ధిని మార్గనిర్దేశం చేసేందుకు జాతీయ విద్యా విధానం ఒక సమగ్ర చట్టం. మొదటి జాతీయ విద్యావిధానం 1968లోనూ, రెండవది 1986 లోనూ ప్రవేశపెట్టబడినాయి. మూడవదైన ప్రస్తుత జాతీయ విద్యావిధానం 2020, కేంద్ర కేబినట్ చే 29, జూలై, 2020 ఆమోదం పొందబడినది.

**జాతీయ విద్య ప్రణాళిక 2020లో** పాఠశాల విద్యకు సంబంధించి 8 ముఖ్య విషయాలపై ఈ క్రింది సిఫార్సులు చేయబడినవి.

## 1. పూర్వ ప్రాథమిక విద్య (Early Childhood Care & Education)

**సిఫార్సులు**

పిల్లలలో 85% మించి మెదడు సమగ్ర అభివృద్ధి 6 సం॥ లోపు జరుగుతుంది. కాబట్టి

1. 2030 నాటికి నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య పాఠశాల సంసిద్ధతగా 1వ తరగతిలోపే పిల్లలందరికి అందాలి.
2. పూర్వ ప్రాథమిక విద్య ఈ క్రింది సంస్థల ద్వారా అందించబడుతుంది.
   (1) స్వతంత్ర అంగన్‌వాడీలు
   (2) ప్రాథమిక పాఠశాలలతో కలసి ఉన్న అంగన్‌వాడీలు
   (3) ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాలలోనే పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలల ఏర్పాటు
   (4) స్వతంత్ర పూర్వ ప్రాథమిక విద్యాసంస్థలు
3. పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలలో నాణ్యత కలిగిన మౌలిక వసతులు, ఆట వస్తువులు, శిక్షణ పొందిన అంగన్‌వాడీ వర్కర్స్ / టీచర్లు. వీటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తాయి.
4. ఇంటర్‌మీడియట్ ఆపై విద్యార్హత కల్గిన అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య యందు 6 నెలల సర్టిఫికేట్ కోర్సు ఇవ్వబడుతుంది. తక్కువ విద్యార్హత కల్గిన వారికి పునాది విద్య - సంఖ్యా విద్య తదితర అవసరమైన విషయాలతో ఒక సం॥ డిప్లమా కోర్స్ నిర్వహించబడుతుంది.
5. ప్రతి బాలుడు / బాలిక 1వ తరగతి కంటే ముందే సంసిద్ధత తరగతికి వెళ్ళాలి.
6. గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలో దశల వారీగా పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించబడుతుంది.

7. మానవ వనరుల మంత్రిత్వశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, గిరిజన అభివృద్ధిశాఖ సంయుక్తంగా పనిచేయాలి.
8. అంగన్‌వాడీ టీచర్ల నిరంతర వృత్యంతర అభివృద్ధికి తగిన వసతులు కల్పించబడాలి.

**అమలులో ఉన్నవి :**

1. పూర్వ ప్రాథమిక విద్యను మరియు పౌష్టిక ఆహారాన్ని అందించడం కోసం అంగన్‌వాడీలను వై.యస్.ఆర్. పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చబడుచున్నవి.
2. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పాఠ్యాంశాలను, కృత్య పత్రాలను రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ మరియు స్త్రీ శిశు సంక్షేమశాఖలు సంయుక్తంగా తయారుచేస్తున్నారు.
3. 3529 గిరిజన ప్రాథమిక పాఠశాలలో 2020–21 విద్యా సంవత్సరం నుండి సంసిద్ధతా తరగతులు నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.
4. పూర్వ ప్రాథమిక విద్యను నిర్వహించుటకు అవసరమయ్యే శిక్షణలు, పర్యవేక్షణలు పాఠశాల విద్యాశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖ మరియు గిరిజన సంక్షేమశాఖ లు సంయుక్తంగా చేపడతాయి.

## 2. పునాది విద్య మరియు సంఖ్యాశాస్త్రం (Foundational Literacy and Numeracy)

**సిఫార్సులు:**

1. 2025 నాటికి అన్ని ప్రాథమిక పాఠశాలల్లో సార్వత్రిక పునాది విద్య మరియు సంఖ్యాశాస్త్రాలకు అత్యధిక ప్రాధాన్యత.
2. ఉపాధ్యాయ ఖాళీలు నిర్ణీత కాల వ్యవధిలో వీలైనంత త్వరగా భర్తీ చేయబడతాయి.
3. 1వ తరగతి పిల్లలందరికీ మొదటి మూడు నెలల కాలానికి ఆటల ఆధారిత పాఠశాల సంసిద్ధత పుస్తకం ఇవ్వాలి.
4. అన్ని పాఠశాలల్లో గ్రంధాలయాలు, డిజిటల్ గ్రంధాలయాలు అభివృద్ధి చేయబడాలి.
5. మధ్యాహ్న భోజనానికి అదనంగా శక్తినిచ్చే ఉదయపు అల్పాహారం ఇవ్వాలి.

**అమలులో ఉన్నవి :**

1. నూతన పాఠ్య పుస్తకాలలో పాఠశాల సంసిద్ధతకు సంబంధించిన విద్యా విషయాలను మొదటి రెండు నెలల బోధనాభ్యసన నిమిత్తం పొందు పరచడం జరిగింది.
2. విద్యా వారధి పేరుతో విద్యార్థులకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించేందుకు మరియు వారి అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరచేందుకు ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం జరిగింది.
3. పాఠశాల గ్రంధాలయాలకు సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేయడం జరిగింది. మరియు పఠనా సౌకర్యాలను కల్పించడం జరిగింది.

## 3. మధ్యలో బడి మానివేసే పిల్లల శాతాన్ని తగ్గించి సార్వత్రిక విద్య అందుబాటులోకి తెచ్చుట (Curtailing Dropout Rates and Ensuring Univesal Access)

**సిఫార్సులు:**

1. పూర్వ ప్రాథమిక విద్య నుండి సెకండరీ విద్య వరకు 100% పిల్లలు పాఠశాలల్లో నమోదు కావాలి.
2. ఉపయుక్తమైన, తగిన మౌలిక వసతులు కల్పించుట
3. పాఠశాలల్లో విద్యార్థులను జాగ్రత్తగా పరిశీలిస్తూ విద్యాభ్యసనలో అందరి భాగస్వామ్యం ఉండేలా చూడాలి.
4. ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు ఇచ్చే వ్యవస్థ ఉండాలి.
5. సార్వత్రిక, దూర విద్య కోర్సులు Open Distance Learning సార్వత్రిక విద్యలో రాష్ట్ర సంస్థలు State Institutes Open Schooling
6. పాఠశాలల నమోదు, గుర్తింపునకు తక్కువ నిబంధనలు ఉండేలా చూడాలి.
7. దాతలు-ప్రభుత్వ భాగస్వామ్యం, ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్య విధానంలో పాఠశాలలు నిర్వహించాలి.

**అమలులో ఉన్నవి :**

1. మన బడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.
2. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా 10వ తరగతి మరియు ఇంటర్‌మీడియట్ కోర్సులలో ప్రవేశానికి అవకాశం కల్పించుట.
3. విద్యార్థుల ప్రగతిని సమీక్షించడానికి ఆన్‌లైన్ ద్వారా విద్యార్థుల ప్రగతి నమోదు మరియు విశ్లేషణ.
4. నూతన పాఠశాలలు ప్రారంభించుకోవడానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు మరియు ఉత్తర్వులు.
5. గత 3సం॥ గా విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తిలో పెరుగుదల

## 4. పాఠశాల విద్యా ప్రణాళిక, బోధనా శాస్త్రం (Curriculam and Pedagogy in Schools)

**సిఫార్సులు:**

1. తక్కువ మాడ్యుల్స్‌తో సెమిస్టర్ విధానం మొదలు పెట్టాలి.
2. మూల్యాంకనము అభ్యసన ఫలితాలకు పరస్పర సంబంధం ఉండాలి.
3. ఉపాధ్యాయుల సమగ్ర అభివృద్ధి అవసరం.
4. ఎలా నేర్చుకోవాలో నేర్చుకోవడం పై ముఖ్యంగా దృష్టి సారించాలి.
5. విమర్శనాత్మక ఆలోచన, పరస్పర ఆలోచనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.
6. విద్యార్థులకు పాఠ్యాంశాల ఎంపికలో ఎక్కువ స్వేచ్ఛ ఉండాలి.
7. కనీసం 5వ తరగతి వరకు మాతృభాష లేదా ప్రాంతీయ భాష లేదా స్థానిక భాషలో విద్యాబోధన ఉండాలి.
8. బహుభాషా విధానాన్ని ప్రోత్సహించాలి. త్రిభాషా విధానంలో ఎక్కువ భాషలకు సంబంధించిన టీచర్ల కొరకు ఇతర రాష్ట్రాలలో పరస్పర అంగీకార ఒప్పందం ఉండాలి.

9. అత్యంత నాణ్యమైన ద్విభాషా పాఠ్య పుస్తకాలు, బోధనాభ్యసన సామగ్రి ఉండాలి.
10. విద్యార్థులకు భారతీయ భాషలన్నింటిని పరిచయం చేయాలి.
11. కనీసం రెండు సంవత్సరాల పాటు ఒక భాషను శాస్త్రీయంగా అభ్యసించడం కూడా ఒక ఐచ్ఛికంగా ఉండాలి.
12. భారతీయ సంజ్ఞా భాషను ప్రామాణికరించాలి.
13. జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం 2005 ను ప్రతి 5 సం॥కు నవీకరించాలి.
14. జాతీయ పాఠ్య పుస్తకాలలో స్థానిక విషయాలు ఉండాలి.
15. మూల్యాంకనం విద్యార్థుల అభివృద్ధికి దోహద పడే విధంగా మార్పు చేయాలి.
16. ఈ మార్పులు 2022-23 విద్యాసంవత్సరం నుండి మొదలు కావాలి.
17. 3, 5, 8 తరగతులకు రాష్ట్ర ప్రభుత్వ పరీక్షలుండాలి.
18. SAS , NAS పరీక్షలకు నేషనల్ ఎసెస్‌మెంట్ సెంటర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకత్వం చేయాలి.
19. ప్రవేశ పరీక్షలు NTA నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ నిర్వహించాలి.
20. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అండగా ఉండాలి.

**అమలులో ఉన్నవి :**

1. 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా నూతన పాఠ్యపుస్తకాల రూపకల్పన
2. ప్రతీ తరగతి వర్క్‌బుక్‌ల రూపకల్పన
3. ఉపాధ్యాయ కరదీపికలను రూపొందించుట
4. తెలుగు మరియు ఆంగ్ల భాషలలో ఒకే పుస్తకంలో పాఠ్యాంశాల ప్రచురణ (బైలింగ్వల్)
5. సెమిష్టర్ విధానంలో పాఠ్యపుస్తకాల ప్రచురణ
6. స్థానిక వాతావరణం మరియు పరిస్థితులకనుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పన

## 5. ఉపాధ్యాయులు (TEACHERS)

**సిఫార్సులు:**

1. 4 సంవత్సరాల సమగ్ర ఉపాధ్యాయ విద్య చదువు కొనుటకు ప్రతిభ ఆధారిత ప్రోత్సాహకాలు ఉండాలి.
2. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టుటకు ప్రతిభ కల్గిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.
3. పాఠశాల ఆవరణలో గాని, దగ్గరలో గాని ఉపాధ్యాయులకు గృహవసతి కల్పించటం అలాంటి ఒక ప్రోత్సాహమే.
4. ఉపాధ్యాయ బదిలీలు తగ్గించాలి అవసరం మేరకే చేయాలి.
5. ఉపాధ్యాయుల నియామకాలు:- ప్రతి సబ్జెక్ట్ టీచర్‌కు వారు బోధించే పాఠ్యాంశానికి సంబంధించిన TET లేదా NTA పరీక్షల మార్కుల ఆధారంగానే జరగాలి.
6. పాఠశాల సముదాయాలకు సంబంధించి తగినంత మంది సబ్జెక్ట్ ఉపాధ్యాయులను

నియమించి వారు ఆ పాఠశాల సముదాయంలోని వివిధ పాఠశాలల్లో పనిచేయడానికి అనుమతించాలి.

7. వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి ప్రత్యేక నిపుణత కలిగిన బోధకులు ఉండాలి.
8. రాబోయే రెండు దశాబ్దాలలో వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి ఉత్పన్నమయ్యే ఉపాధ్యాయ ఖాళీలను పూరించుటకు తగిన ప్రణాళిక ఉండాలి.

**పని వాతావరణం, సంస్కృతి** (Service Environment and culture) :

1. పాఠశాలలో గౌరవప్రదమైన, ప్రశాంతమైన పని వాతావరణం ఉండాలి.
2. పాఠశాల సముదాయాలు, పాఠశాలల రేషనలైజేషన్ విషయంలో రాష్ట్రాలు తమకు తగిన వినూత్న విధానాలు అవలంభించవచ్చు.
3. పాఠశాల / పాఠశాల సముదాయాల పరిపాలనలో ఉపాధ్యాయులు మరింతగా మమేకం కావాలి.
4. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండకూడదు.
5. 2022 నాటికి ఉపాధ్యాయులకు జాతీయ వృత్తి ప్రామాణికాలు అభివృద్ధి చేయబడతాయి.

**క్రమానుగత వృత్యంతర అభివృద్ధి** (Continuous Professional Development) :

1. ప్రతి ఉపాధ్యాయుడు ప్రతీ సం॥ కనీసం 50గం॥ వృత్యంతర శిక్షణ తప్పనిసరిగా తీసుకోవాలి.
2. ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపాల్స్/పాఠశాల సముదాయ నాయకులు ప్రతీ సం॥ కనీసం 50గం॥ నాయకత్వ శిక్షణ తప్పనిసరిగా తీసుకోవాలి.

**వృత్తి నిర్వహణ-అభివృద్ధి** (Carrer Management and Progression) :

1. ఒక బలమైన ప్రతిభ ఆధారిత, పదవీకాలం, పదోన్నతి, జీతభత్యాల లెక్కింపు పద్ధతి అభివృద్ధి చేయబడాలి.
2. పాఠశాల విద్యలో అన్నిస్థాయిలలో సేవాపరిస్థితులలో సమానత్వం కల్పించాలి.

**ప్రత్యేక ఉపాధ్యాయులు** (Sepcial Educators) :

1. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విద్యాబోధనకు ప్రత్యేక ఉపాధ్యాయులు అదనంగా ఉండాలి.

**ఉపాధ్యాయ విద్య** (Teacher Education) :

1. 2030 నాటికి ఉపాధ్యాయ విద్య క్రమంగా బహుళ విభాగ కళాశాలకు, విశ్వ విద్యాలయాలకు తరలించబడుతుంది.
2. 2030 నాటికి ఉపాధ్యాయుల కనీస అర్హత నాలుగు సంవత్సరాల సమీకృత బి.ఇ.డి. డిగ్రీగా ఉంటుంది.
3. ప్రాథమిక విధులను నొక్కి చెపుతూ బి.ఇ.డి.లో బలమైన ఆచరణాత్మకమైన శిక్షణ ఉంటుంది.
4. స్థానిక విజ్ఞానం, నైపుణ్యాల మెరుగుదలకు తక్కువ కాల వ్యవధితో స్థానిక ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు ఉండాలి.

5. తక్కువ నైపుణ్యం, ప్రామాణాలు కలిగిన ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు త్వరితగతిన మూసివేయాలి.

**అమలులో ఉన్నవి :**

1. ఉపాధ్యాయ నియామక పరీక్షలలో (డి.యస్.సి.) ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మార్కులకు ప్రాధాన్యం.
2. పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల కీలకపాత్ర
3. విద్యార్థుల నిరంతర అభ్యసనా మెరుగుదల కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు పెద్ద ఎత్తున శిక్షణా కార్యక్రమం నిర్వహణ.
4. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు "నిష్ఠ" కార్యక్రమం ద్వారా పాఠశాల నిర్వహణా నైపుణ్యాలను పెంపొందించుట

## 6. సమానమైన సమీకృత విద్య (అందరు నేర్చుకోవడం) (Equitable and Inclusive Education)

**సిఫార్సులు:**

1. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల పై సమగ్రదృష్టి పెట్టాలి.
2. వైకల్యాలు, సామాజిక–ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక గుర్తింపులు, సామాజిక సంస్కృతులు, లింగబేధాల ఆధారంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులపై దృష్టి సారించాలి.
3. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల నివాసప్రాంతాలు ప్రత్యేక విద్యా మండళ్ళుగా గుర్తింపబడాలి.
4. బాలికల అవసరాల పై మరింత దృష్టి పెట్టాలి.
5. బాలికల కొరకు లింగ మిళిత నిధి (Gender Inclusion Fund) ఒక నిధి ఉండాలి.
6. JNVల ప్రమాణాలతో ఉచిత వసతి సౌకర్యాలు కల్పించాలి. కొత్తగా JNV మరియు KVలు ప్రారంభించాలి. KGBVలు విస్తరించాలి.
7. ఉపాధ్యాయ విద్యలో సమ్మిళితం సమానత్వం ఒక ముఖ్య అంశంగా ఉండాలి.
8. పాఠ్యాంశాల నుండి పక్షపాత ధోరణికి సంబంధించిన వాటిని తొలగించాలి.
9. SEDGsలకు ఆమోదయోగ్యమైన పద్ధతిలో పూర్వప్రాథమిక విద్య, పునాది విద్య, సార్వత్రిక విద్యలు అమలు చేయాలి.

**అమలులో ఉన్నవి :**

1. యస్.సి, యస్.టి., మైనార్టి మరియు వెనుకబడిన తరగతులు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు.
2. బాలికా విద్యను ప్రోత్సహించేందుకు 352 కస్తూరబా గాంధీ బాలికా విద్యాలయాలు ఏర్పాట్లు
3. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం 672 భవితా కేంద్రాలు ఏర్పాటు

## 7. పాఠశాల సముదాయం ద్వారా పరిపాలన (Governance through School Complex)

**సిఫార్సులు:**

1. పాఠశాల సముదాయాలను శక్తివంతమైన ఉపాధ్యా సంఘాలు, పాఠశాల నాయకులు, ఇతర సిబ్బందిని తయారు చేసే విధంగా ప్రోత్సహించాలి.
2. వృత్తి విద్య, వయోజన విద్య సహా అన్ని స్థాయిలలో విద్యను సమీకృతం చేయాలి.
3. మానవ, భౌతిక వనరులను భాగస్వామ్య పద్ధతిలో అందరూ కలసి ఉపయోగించుకోవాలి.
4. అత్యధిక సామర్థ్యం కలిగిన మానవ, భౌతిక వనరుల సముదాయాన్ని అభివృద్ధి చేయాలి.
5. అత్యంత దృఢమైన, మెరుగైన పరిపాలన, పర్యవేక్షణ, ఆవిష్కరణ వంటి కార్యక్రమాలకు పాఠశాల సముదాయాలు నేతృత్వం వహించాలి.

**అమలులో ఉన్నవి :**

1. 4034 పాఠశాల సముదాయాలు నిర్వహణ
2. నాణ్యమైన పాఠశాల సముదాయాల కోసం పునర్వ్యవస్థీకరణ

## 8. ప్రామాణికాలు నెలకొల్పడం–గుర్తింపు (Standard setting and Accreditation)

**సిఫార్సులు :**

పరిపాలన, నియంత్రణలలో నాలుగు వేర్వేరు విధులను వేరువేరు స్వతంత్ర సంస్థలు చూడాలి.

| పరిపాలనలో పాత్ర | చూసే సంస్థ |
|---|---|
| 1. ప్రణాళిక తయారీ మరియు మొత్తం పర్యవేక్షణ | పాఠశాల విద్య విభాగం<br>Dept. of School Education |
| 2. కార్యకలాపాలు మరియు సేవా నిబంధనలు | పాఠశాల విద్యా సంచాలకులు<br>Directorate of School Education |
| 3. పాఠశాల విద్యలో వృత్తిపరమైన నాణ్యత ప్రమాణాలపై భరోస | రాష్ట్ర పాఠశాల ప్రమాణాల మండలి కొరకు చట్టాన్ని SCERT అభివృద్ధి చేయాలి. |
| 4. విద్య విషయాలు, విద్య ప్రమాణాలు, పాఠ్య ప్రణాళిక | SCERT |

**అమలులో ఉన్నవి :**

1. పాఠశాలల పనితీరును పర్యవేక్షించేందుకు " ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ & మానటరింగ్ కమీషన్ ఏర్పాటు